# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 30 ఎడిటర్ : పాలగోని రాజేష్ ఆదివారం 23 -02-2025 పేజీలు : 8 వెల : 4-00










## సొరంగ ప్రమాదానికి
# బాధ్యత రేవంత్‌దే

- రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
- ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు





హైదరాబాద్,ఫిబ్రవరి22 **సూర్యటుడే న్యూస్** : ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువక ముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు

మిగతా 2లో




## కులగణన
# రాహుల్ ఇచ్చిన అవకాశం

### నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
### కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి
### విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
### కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి22 **సూర్యటుడే న్యూస్** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెల్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో

మిగతా 2లో





# మహిళలకు నెలనెలా..
# 2500 పథకం

- చర్చించేందకు అవకాశం ఇవ్వండి

-సిఎం రేఖాగుప్తాకు మాజీ సిఎం అతిషి లేఖ

వివరాలు 2లో




# నేడు గ్రూప్-2
# మెయిన్స్ యథాతథం

-తప్పుడు ప్రచారం నమ్మొద్దు
-ఏపీపీఎస్సీ

# కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



నిజామాబాద్, **సూర్యటుడే న్యూస్** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం

మిగతా 2లో


# కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం



ప్రయాగరాజ్, సూర్యటుడే న్యూస్ ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

మిర్చి రైతుల
# సమస్యలపై బాబు ఫోకస్

### రైతు సంఘం నేతలతో చంద్రబాబు చర్చ



- రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు ఏపీ సచివాలయంలో సమావేశం
- రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మిర్చి పంటలకు టెక్నాలజీ. వాడమని సీఎం చంద్రబాబు అన్నారు.

వివరాలు 2లో

# అసెంబ్లీ సమావేశాలకు హాజరు కానున్న జగన్



అమరావతి, **సూర్యటుడే న్యూస్** అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైకాపా అధినేత జగన్ నిర్ణయించినట్టు సమాచారం. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం గవర్నర్ ప్రసంగానికి హాజరుకా నున్నారు. మంగళవారం నుంచి శాసనసభకు హాజరుపై జగన్ ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. శాసనసభకు, బ్జడెట్ సమావేశాలకు రావడంపై పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. 24న ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 28న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశముంది. 15 పనిదినాలు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలనేదానిపై నిర్ణయంతీసుకోనున్నారు.

# టన్నెల్ ప్రాంతంలో సహాయక చర్యలు
## అక్కడే ఉండి పరిశీలిస్తున్న మంత్రులు



నాగర్‌కర్నూల్, **సూర్యటుడే న్యూస్** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటు చేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీట ర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.'ఉదయం 8గంటలకు



- మిగతా 2లో పేజిలో

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

(మొదటి పేజీ (తరువాయి)

కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా



శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు.

## నేటి గ్రూప్-2 పరీక్షలు యధాతథం

అమరావతి,ఫిబ్రవరి22 ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఆదివారం 23వ తేదీ యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది

. కమిషన్ తెలిపిన ప్రకారం, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున గ్రాడ్యు యేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది.ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం.

అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం



(మొదటి పేజీ (తరువాయి)

చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఒక్కరోజే 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శనివారం సంగమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్, మంత్రులు స్వతంత్ర దేవ్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు.

ఈ నాయకులందరూ కలిసి సంగమంలో స్నానం ఆచరించారు. ఆ తర్వాత నడ్డా తన కుటుంబంతో కలిసి సూర్య భగవానుడికి ప్రార్థనలు చేసి, గంగా తల్లికి చీర, కొబ్బరికాయ, పూలు భక్తితో సమర్పించారు.

## నేటి గ్రూప్-2 పరీక్షలు యధాతథం

(మొదటి పేజీ (తరువాయి)

గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది.ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది.

ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో

ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది.

# టన్నెల్ ప్రాంతంలో సహాయక చర్యలు

(మొదటి పేజీ (తరువాయి)

కార్మికులు టన్నెల్ లోపలికి టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు. వెంటనే అప్రమత్తమై 42 మంది కార్మికులు బయటకు తీసుకొచ్చారు. బోరింగ్ మిషన్ ముందున్న 8మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. 8మంది ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఉత్తరాఖండ్‌లో ఇలాంటి ఘటన జరిగితే టన్నెల్‌లో వారిని రెస్క్యూ చేసిన ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాం. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝార్ఖండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్‌కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్‌గా మారింది. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.



## ప్రొటెం స్పీకర్ గా అరవింద్ సింగ్ లవ్లీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22: భారతీయ జనతా పార్టీ నేత అరవింద్ సింగ్ లవ్లీని ప్రొటెం స్పీకర్ గా లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా శనివారంనాడు నియమించారు. ఢిల్లీ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈనెల 24వ తేదీ సోమవారంనాడు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశంలో మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక నిర్వహిస్తారు. దీనికి ముందు ఉదయం 11 గంటలకు కొత్త ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఢిల్లీ అసెంబ్లీ బులిటెన్ ప్రకారం, ఫిబ్రవరి 25న అసెంబ్లీని ఉద్దేశించి ఎల్జీ సక్సేనా మాట్లాడతారు. అనంతరం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికను సభలో ప్రవేశపెడతారు. 26వ తేదీ ఉదయం 11 గంటలకు ఎల్జీ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతుంది. అనంతరం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా గురువారంనాడు ప్రమాణస్వీకారం చేసిన రేఖా గుప్తా ఆ తర్వాత కొద్ది గంటలకే తొలి క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. రెండు కీలక నిర్ణయాలు ప్రకటించారు.

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

(మొదటి పేజీ (తరువాయి)

. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు.

సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్ధతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది.

వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నేడు గ్రూప్-2 మెయిన్స్ యథాతథం

అమరావతి, భీమోదయం: ఈనెల 23వ తేదీన జరిగే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష యథాతథంగా జరుగుతుందని ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఆదివారం ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుందని వెల్లడించింది. అభ్యర్థులు 15 నిమిషాలు ముందే పరీక్షా కేంద్రానికి రావాలని సూచించింది. గ్రూప్-2 మెయిన్స్ వాయిదా అంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఖండించింది. సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఏపీపీఎస్సీ సూచించింది. తప్పుడు ప్రచారం చేసేవారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరోవైపు ఇప్పటికే ఏపీపీఎస్సీ గ్రూపు-2 మెయిన్స్? పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గ్రూప్?-2 పరీక్షలకు 92 వేల 250 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన కొన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లను మరిన్ని కట్టుదిట్టంగా చేశారు.ఆ టైమ్? దాటితే అనుమతించరు: ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పేపర్-1 పరీక్ష ఉంటుంది. అభ్యర్థులు ఉదయం 9.30 గంటలలోపు ఆయా ఎగ్జామ్ సెంటర్లకు చేరుకోవాలి.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 ఫిబ్రవరి 2025

# శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స
- సెం రేవంత్ దిగ్భ్రాంతి...హుటాహుటిని ఉత్తమ్ చేరిక

నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి22 ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక



చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం.

## మనసులో మాలిన్యం ప్రమాదం!

తిరుమల,ఫిబ్రవరి22: మన ఆలోచనల్లో స్వచ్ఛత లేకపోతే, ఎన్ని ఆలయాలు సందర్శించి, ఎంతమంది దేవుళ్లను మొక్కుకున్నా లాభం లేదు. మాలిన్యంతో దేవుడిని పూజించినా ఫలితం ఉండదు. మరకత మాణిక్యాలతో అలంకరించి, సుగంధ పూలతో, వేద మంత్రాలతో పూజించినా పుణ్యం సంప్రాప్తించదు. మనసులో మాలిన్యం పెట్టుకుని స్వార్థంతో వ్యవహరించే వారిని భగవంతుగు కూడా దగ్గరకు రానీయడు. సమస్త జీవరాశి పట్ల కారుణ్య భావన కలిగి ఉండాలంటారు ద్రష్టలు. సాటి మనుషులను చిన్న చూపు చూసే మానవులు, జీవ జంతుజాలం పట్ల ఉదాత్తంగా, సమదృష్టితో ఎలా వ్యవహరించగలరు? ఈ భూమ్మీదకు వచ్చిన వాళ్లందరూ రక్తసంబంధం లేకపోయినా, మనకు భ్రాతృ సమానులే. అందరిలో తనను చూసుకునే వ్యక్తి ఉన్నత వ్యక్తిత్వం గల ఉత్తముడు. వయసుతో పాటు మనసు పరిధి విస్తృతం కావాలి. భూమ్మీద ముక్తి సంపాదించుకునే మార్గాలు ఇన్ని ఉన్నా, కారుచీకట్లో కొట్టుమిట్టాడటం మనిషికే చెల్లింది.'ఎక్కడో ఏదో ఉందని కాక, ఇక్కడే భూమ్మీద, ఈ జన్మతో దాన్ని సాధించడమే జన్మ సార్థకత' అని తెలుసుకుంటే ముముక్షు భావనలు మనలో అంకురించినట్లే! ప్రతి మనిషిలోనూ ఈ మానవత్వ భావనలు వెల్లివిరిస్తే, భూలోకమే ముక్తిదాయక వనం. సర్వత్రా పరిశుద్ధాత్మలు సంచరించే పుణ్యస్థలమై స్వర్గతుల్యమై విలసిల్లుతుంది. సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తిని అంతా పాటించాలి.

## ఉన్నతాధికారి ఇంట్లో ముగ్గురు మృత్యువాత

తిరువనంతపురం,ఫిబ్రవరి22: కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవులు పెట్టారు. అవి పూర్తయిన తర్వాత కూడా ఆయన తిరిగి విధుల్లోకి రాలేదు. దాంతో మనీశ్‌ను కలిసేందుకు స్నేహితులు ఎర్నాకుళం జిల్లాలోని అతని క్వార్టర్స్‌కు వెళ్లి చూశారు. కానీ అక్కడికి వెళ్లగానే దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చి తలుపులు తీయగా మనీశ్ ఒక గదిలో, ఆయన సోదరి షాలిని మరో గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. వారి తల్లి వేరే గదిలో మంచంపై నిర్జీవంగా కనిపించింది. ఆ మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు చల్లినట్లుగా ఉంది. పక్కనే వీరు ముగ్గురూ దిగిన ఫొటో ఉంది. దీంతో ఈ ఘటన అనుమానాలకు దారితీసింది. ఆమె ముందే చనిపోయి ఉండొచ్చని, లేకపోతే ముందే చంపేసి, వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వారు మృతి చెందినట్లు కొచ్చి పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. ఫోరెన్సిక్ పరీక్ష తర్వాత ఈ మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. అలాగే ఒక గదిలో డైరీని గుర్తించారు. విదేశాల్లో ఉన్న సోదరికి తమ మరణం గురించి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న అన్ని పత్రాలను ఆమెకు అందించాలని కేరళ పోలీసులను ఉద్దేశించి అందులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు బలపడుతున్నాయి. మనీశ్ కుటుంబం స్వరాష్ట్రం ఝార్ఖండ్. ఆయన గతంలో కోళికోడ్ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ విభాగంలో పనిచేశారు. తర్వాత సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగానికి బదిలీ అయ్యారు. కొద్దినెలల నుంచి ఆయనతో పాటు తల్లి, సోదరి కూడా ఉంటున్నారు. ఇక షాలిని ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో తొలిర్యాంకు సాధించారు. ఆ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసును సీబీఐ విచారిస్తోంది. ఈ కేసులో ఆమె నిందితురాలిగా ఉన్నారు. దీంతో మనస్తాపానికి గురై వీరి కుటుంబం ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల మనీశ్ లీవ్ పెట్టింది కూడా ఆ లీగల్ కేసు పనిమీదే అని తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

## ఉనికిలో లేని శాఖకు మంత్రి

### 20 నెలల తరవాత గుర్తించిన ఆప్ ప్రభుత్వం

### దుమ్మెత్తి పోసిన బిజెపి



చండీఘడ్,ఫిబ్రవరి22 ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న ఆప్‌ను ఇరుకున పెట్టేలా ఉంది. . ఈవిషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనిపై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. 2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మేలో కుల్దీప్‌సింగ్ ధలివాల్ కు రెండు శాఖలు కేటాయించింది. ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికి లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై భాజపా విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది. ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా ఆ మంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. అలాంటి ఒక శాఖను తన మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం సీఎంకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోండని మండిపడింది. ఇప్పుడు బిజెపి చేతికి ఇదో అస్త్రంగా మారింది.

## మారిషస్ స్వాతంత్ర్యోత్సవాల అతిథిగా మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి22 మారిషస్ స్వాతంత్ర్యోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ మేరకు ప్రధాని మోడీకి ఆహ్వానం అందింది. వచ్చే నెలలో జరిగే మారిషస్ 57వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ గౌరవ అతిథిగా హాజరవుతారని మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు రాబోయే వేడుక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ప్రపంచ అధినేతల్లో మోదీ ఒకరని.. బిజీ షెడ్యూల్‌లోనూ ఆయన తమ ఆహ్వానాన్ని అంగీకరించడం గౌరవంగా భావిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. 1968 మార్చి 12న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మారిషస్‌కు స్వాతంత్ర్యం దక్కింది. నాటినుంచి మారిషస్ ఏటా మార్చి 12ను నేషనల్ డేగా నిర్వహించుకుంటోంది. కాగా గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మారిషస్ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మారిషస్ ఆమెకు గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాను ప్రదానం చేసింది. ఇప్పుడు ప్రధాని మోడీ హాజరవుతారు. ఈ రెండు దేశాల మధ్య పటిష్ట బంధం ఉంది.

## పాక్ జైలు నుంచి 22మంది మత్స్యకారుల విడుదల

లాహోర్,ఫిబ్రవరి22: పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంతకాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గుతున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినందుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయసహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రానున్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు అందించింది. ఈ సందర్భంగా భారత్-పాక్ ప్రభుత్వాలకు ఈది ఫౌండేషన్ ఛైర్మన్ ÷జైల్ ఈది ఒక అభ్యర్థన చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా పొరపాటున అంతర్జాతీయ జలాల సరిహద్దులు దాటుతున్న వారిపై దయతో వ్యవహరించాలని అభ్యర్థించారు. వాఘా సరిహద్దు ద్వారా పాక్ అధికారులు ఈ జాలర్లను భారత్‌కు అప్పగిస్తారు. అన్ని పక్రియలు పూర్తిచేసిన తర్వాత మన అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లుచేస్తారు. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించక పోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి. ఇదిలాఉంటే.. జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలు ఉన్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన దేశ జాబితా పేర్కొంది. ఈ సందర్భంగా ఇరు దేశాలు ఈ విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

## లిఫ్ట్‌లో ఇరుక్కుని చికిత్స పొందుతున్న బాలుడు మృతి

### కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు..



హైదరాబాద్,ఫిబ్రవరి22 ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ లిఫ్టులో ఇరుక్కుపోయిన బాలుడు మృతి చెందాడు. శుక్రవారం అపార్ట్‌మెంట్ లిఫ్టుకి, గోడకి మధ్య ఇరుక్కుపోయి.. రెండున్నర గంటలపాటు నరకయాతన అనుభవించిన ఆరేళ్ల బాలుడిని బయటకు తీసి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు కోల్పోయాడు. ఆగాపుర గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్‌కుమార్ కుమారుడు అర్ణవ్(6).. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్కు ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడు చొరవ తీసుకుని లిఫ్టు గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. తాత లగేజీ పెట్టేలోపే లిఫ్టు ఒక్కసారిగా పైకి వెళుతుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడకు మధ్యలో బాలుడు ఇరుక్కుపోగా..కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు, మొదటి అంతస్తుకు మధ్య లిఫ్టు ఆగిపోయింది. అర్ణవ్ హాహాకారాలు, మనవడిని రక్షించండంటూ తాత వేసిన కేకలతో అపార్ట్‌మెంట్‌వాసులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకోవడంతోపాటు డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలను, 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. తొలుత గ్యాస్‌కటర్‌తో లిఫ్టు గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేసినా.. బాలుడి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చివరికి లిఫ్టు గోడలను బద్దలుకొట్టారు. దాదాపు

90 నిమిషాలు శ్రమించి అతికష్టమ్మీద బాలుడిని బయటికి తీశారు. నడుము, కడుపు భాగానికి తీవ్ర గాయాలై.. అపస్మారకస్థితికి చేరిన బాలుడికి 108 వైద్య బృందం ఆక్సిజన్ అందించి..అనంతరం నిలోఫర్ ఆసుపత్రికి తరలించింది. ఐసీయూలో చికిత్స పొందుతూ బాలుడు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. బాలుడిని బతికించేందుకు తీవ్రంగా శ్రమించినట్లు వైద్య బృందం తెలిపింది. మధ్యాహ్నం 12.30 గంటలకు బాలుడు మృతి చెందినట్లు వెల్లడించింది. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రోదనలు మిన్నంటాయి. అపార్ట్‌మెంట్ వాసులు కూడా తీవ్రం కలత చెందారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 ఫిబ్రవరి 2025

# అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా ఏకసభ్య కమిషన్ పని చేయాలన్నారు

### సందె కార్తీక్ మాదిగ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు



పాలమూరు యూనివర్సిటీ,ఫిబ్రవరి 22వర్గీకరణ పై షమీమ్ అక్తర్ రిపోర్ట్ సరిగా చూడకుండా క్యాబినెట్ ఆమోదించి.. పూర్తి చర్చ జరగకుండా ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేసిందన్నారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తీక్ మాదిగ మాట్లాడుతూ కమిషన్ రిపోర్టు లో లోపాలు సరి చేయాలని సీఎం కు సూచించామన్నారు.మేం చెప్పిన అభ్యంతరాలను ముఖ్యమంత్రి గారు పరిగణనలోకి తీసుకొని షమీమ్ అక్తర్ కమిషన్ గడువు పెంచారన్నారు.అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి , సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను కమిషన్ కు చదివి వినిపించామన్నారు.హేతుబద్ధత, న్యాయ సమ్మతంగా జరపాలని సుప్రీం కోర్టు సూచించిందన్నారు.అవి ప్రస్తుత కమీషన్ నివేదికలో మిస్ అయ్యాయని తెలియజేయడం జరిగిందన్నారు.అత్యంత వెనుకబడిన కులలైనా బుడగజంగం,డక్కలి,మాంగ్ వంటి కులాలను అభివృద్ధి చెందిన పంబాల, మన్నె కులాలతో కలిపి వారికి ఒక శాతం రిజర్వేషన్ కేటాయించామన్నారు.దీనివల్ల వెనుకబడిన కులాలు మళ్ళీ దోపిడీకి గురవుతాయిన్నారు. అత్యంత వెనుకబడిన కులాల వారికి 171625 జనాభాను ప్రామాణికంగా తీసుకుని 1% రిజర్వేషన్ కేటాయించారన్నారు.మధ్యస్థ వెనుకబడిన కులాలను చేర్చిన గ్రూప్ - 2 లో 1% రిజర్వేషన్ కేటాయించడానికి అత్యంత వెనుకబడిన కులాల వారి శాతంతో పోల్చితే సగటున 2,62,980 జనాభాను పరిగణనలోకి తీసుకుంటే 32,74,377 జనాభా కలిగిన మాదిగలకు 12.45% శాతం వస్తుంది లేదా ఒకవేళ 3 లక్షల జనాభాను పరిగణనలోకి తీసుకుంటే 11% రిజర్వేషన్లు వస్తాయిన్నారు.కనుక సరైన సూత్రాలను ప్రామాణికంగా తీసుకుని మాదిగలకు న్యాయం చేయాలన్నారు.హేతుబద్ధత లేకుండా నిర్ణయాలతో మాదిగలకు నష్టం జరిగిందన్నారు.మూడో గ్రూప్ లో ఉండాల్సిన అత్యంత అభివృద్ధి చెందిన కులాలను ఒకటవ గ్రూప్ లో చేర్చండం సరైంది కాదన్నారు.తెలంగాణ లో ఎస్సీలలో 3 వ స్థానములో అత్యధికంగా ఉండే 1.35,లక్షలున్న నేతకాని వర్గానికీ అన్యాయం చేసేలా రిపోర్ట్ ఉందన్నారు.మాలలను డీ గ్రూప్ లో చేర్చి వర్గీకరణ చేపట్టాలన్నారు.మాలలకు రిజర్వేషన్ లు శాతం పెంచేందుకు కుట్ర జరిగిందన్నారు.లోపాలను సవరించి రిజర్వేషన్ లు కేటాయింపు చేయాలన్నారు

.న్యాయబద్ధత, హేతుబద్ధత ఉండేలా వర్గీకరణ జరగాలన్నారు.నేతకాని, మహర్,మాల దాసరి, మిత్ అయ్యాల్వర్ వంటి మరికొన్ని కులాలను గ్రూప్ - 3 కేటగిరిలో ఉంచి, మాలలతో డీ గ్రూప్ ను కూడా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు.మాలలకు లబ్ది చేసి నేతకాని, బుడగ జంగాలకు అన్యాయం చేసేలా రిపోర్ట్ ఉంది. దీనిని సరిదిద్దాల న్నారు.కమిషను నివేదిక త్వరగా వచ్చేలా చూడాలని, అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణను సంపూర్ణంగా పూర్తి చేయాలని కోరుతున్నామని తెలిపారు.

## భీమతో కుటుంబానికి ధీమా.... ఆర్ఎం విజయ్ కుమార్

### జీవిత బీమా కుటుంబానికి ఎంతో భద్రత కల్పిస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్




సంగారెడ్డి,ఫిబ్రవరి 22 భీమాతో కుటుంబం చాల ధీమాగా ఉండొచ్చు ఆర్ఎం విజయ్ కుమార్ అన్నారు.శ్రీరామ్ లైఫ్ భీమా చెక్కును నారాయణఖేడ్ బ్రాంచ్ ఆఫీస్ లో అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కల్హేర్ మండలం క్రిష్ణాపూర్ గ్రామానికి చెందిన కాటిపాపల సాయిలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 32000/- ప్రీమియంతో పాలసీ తీసుకోగా ప్రమాదవశత్తు అతడు రోడ్డు ప్రమాదంలో మరణించగా అతనికి రావలసిన మొత్తాన్ని అతని భార్య కాటిపాపల రాణికి 636000/- రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మాజీ జెడ్పిటిసి రాఘవరెడ్డి, సంగారెడ్డి ఏఎం శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ బైండ్ల అశోక్, మల్లేష్, పూర్ణచందర్,డివో నాగ్దర్ ప్రకాష్,చంద్రశేఖర్ రెడ్డి , సంజీవ్,రోషన్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల కవులకు,కళాకారులకు పిల్లెల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ పురస్కారాల కోసం ఆహ్వానం.

### పిల్లెల శ్రీకాంత్పిల్లెల లక్ష్మమ్మ ఫౌండేషన్ చైర్మన్



హైదరాబాద్,ఫిబ్రవరి 21):తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల కవులకు మరియు కళాకారులకు పిల్లెల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ పురస్కారాలు అందజేయనున్నట్లు పిల్లెల లక్ష్మమ్మ ఫౌండేషన్ చైర్మన్ పిల్లెల శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా పిల్లెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కవులు,కళాకారులు,గాయకులు,రచయితలు,డప్పు ఆర్టిస్ట్ లు,డాన్సర్స్,జానపద కళాకారులు,సింగర్స్,కామెడీయన్లు,సినీ కళాకారులు,ఫోక్ సింగర్స్,సినీ గాయకులు,సినీ రచయితలు,యాంకర్స్ ఇలా అన్ని రకాల కళాకారులకు పిల్లెల లక్ష్మమ్మ ఫౌండేషన్ తరపున ఆత్మీయ పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలియజేశారు.ఈ ఆత్మీయ పురస్కారాల కోసం ప్రతి ఒక్క కవులు మరియు కళాకారులు తమ పేరును వాట్సాప్ ద్వారా కాని ఫోన్ చేసి కాని నమోదు చేసుకోవాలని సూచించారు.ఫిబ్రవరి 22వ తేది నుంచి మార్చి 5వ తేది వరకు తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.మీరు సంప్రదించాల్సిన నంబర్స్ 7093850515,9603373515,8121744276 డైరెక్ట్ కాల్ అయినా చేయొచ్చు లేదా వాట్సాప్ ద్వారా అయినా చేసుకోవచ్చు అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

### బోడ ఈదమ్మ కుటుంబానికి అండగా ఉంటాను.ద్యాప నిఖిల్ రెడ్డి

### మధారం మాజీ సర్పంచ్,ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



ఊర్కొండ,ఫిబ్రవరి 22 ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన బొడ ఈదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ద్యాప నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ గుడిగానిపల్లి గ్రామానికి చెందిన మృతురాలు బోడ ఈదమ్మ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు టైగర్ జంగయ్య,రుక్మా రెడ్డి,ఇద్దయ్య,మహేష్ బాబు,బాలస్వామి,రవి ,కృష్ణయ్య,పెద్దయ్య ాలచంద్రి,నర్సిహ్మ,రాములు, వెంకటయ్య,బాలయ్యతదితరులు ఉన్నారు.

## CMRF చెక్కును అందజేసిన BRS మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా 22ఫిబ్రవరి
నారాయణఖేడ్ మండలం చల్లగిద్ద తండాకు చెందిన మీరాబాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 51,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ నాయక్ తదితరులు ఉన్నారు. అనంతరం లబ్ధిదారులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 22ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తాం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 6 గ్యారంటీ పథకాలు అమలు తో పాటు సంక్షేమ పథకాలు కూడా అందచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో శనివారం మధ్యాహ్నం అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని 145 మంది కల్యాణలక్ష్మ 18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి 1,63,18,908/- ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల చెక్కులను పెద్ద అంబర్ పేట పరిధిలోని ఇందిరా గార్డెన్స్ లో స్థానిక ఎంఆర్ఓ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అంది స్తున్నామని అన్నారు త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పింఛన్లు చేపడతామని దశల వారీగా అన్ని కార్యక్ర మాలు చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వెటర్నరీ డాక్టర్ పిట్ల బాలయ్య కుటుంబానికి 5లక్షల భీమా చెక్కు అందచేసిన ఎస్ బి ఐ లైఫ్ సీనియర్ అసిస్టెంట్ మేనేజర్



నర్సాపూర్,ఫిబ్రవరి 22 :ఇటీవల మరణించిన వెటర్నరీ డాక్టర్ పిట్ల బాలయ్య కుటుంబానికి ఎస్ బిఐ లైఫ్ సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ ప్రదీప్ కుమార్ యాదవ్ ఐదు లక్షల భీమా చెక్కును అందచేశారు. అతని భార్య పిట్ల అంజమ్మ కొడుకు పిట్ల వెంకటేష్ కు ఐదు లక్షల చెక్కు రుస్తుంపేట్ గ్రామం లో అందచేశారు ఈ కార్యక్రమం లో మేనేజర్ ప్రదీప్ ఇన్సూరెన్సు అడ్వైసర్ అపర్ణ ( శేఖమ్మ ) గారు డెవలప్మెంట్ మేనేజర్ బుజంగా రావు శ్రీశైలం పాల్గొన్నారు.

## ఏమిటి-ఈవి ఆఫీస్ ను సందర్శించిన తెలంగాణ మొదటి శాసనసభ స్పీకర్ మధుసూదన చారి గారు మరియు టీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్



సికింద్రాబాద్,ఫిబ్రవరి 22
తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభపతి శ్రీ మధుసూదానా చారి గారు మరియు టీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్ గారు ఈ రోజు సికింద్రాబాద్ లోని ఏమిటి-ఈవి ఆఫీస్ను సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెహికల్ ను మరియు ప్లాన్ గురించి తెలుసుకొని,ఫ్యూచర్ అంతా కూడా ఈవి అండ్ సోలార్ యుగమే అని తెలియజశారు.... వెహికల్ పిక్ అప్ కూడా బాగుంది అని ఏమిటి సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారిని అండ్ కంపెనీ టీం మెంబెర్స్ ని అభినదిస్తూ...డైరెక్ట్ సెల్లింగ్ లో ఫ్యూచర్ ఉంది అని చెప్పడం జరిగింది యువత ఈ రంగానికి ఇప్పుడు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని అలాగే ఈ డైరెక్ట్ సెల్లింగ్ ఎంబీఏ లో సబ్జెక్టు గా ఈ మధ్య వచ్చింది.... సెంట్రల్ గౌట్ పూర్తిగా లీగల్ చేసింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఫౌండర్ మెంబెర్స్ తిరువెంగలయ్య గారు, రాంబాబు గారు, భార్గవి గారు, రాములు, యాదగిరి, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు

## నరేందర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### జహీరాబాద్ MP సురేష్ కుమార్ షెట్కార్



సంగారెడ్డి జిల్లా 22ఫిబ్రవరిమెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వుట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని యం.పి. సురేష్ కుమార్ షెట్కార్ కోరారు. శనివారం జహీరాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23
ఫిబ్రవరి 2025

# ఖబర్దార్ కెసిఆర్ జగదీష్ నోరు అదుపులో పెట్టుకో

### పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్



మాడుగుల పల్లి మండల పరిధిలోని ఇసుక బావి గూడెం గ్రామం లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు వేములపల్లి పి ఎస్ సి ఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ శనివారం మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత తెలుగు దేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై టీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జగదీశ్వర్ రెడ్డి స్థాయికి మించి విమర్శించడం తగదు అన్నారు అదేవిధంగా జగన్తో అంటగాగి ఈరోజు తెలుగుదేశం పార్టీని అధినాయకుని చూసి రాజకీయంగా భయపడుతూ విమర్శించడం సిగ్గుచేటు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ తెలంగాణ కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారు ఈరోజు టిఆర్ఎస్ పార్టీ తన అస్తిత్వాన్ని కోల్పోతూ తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణకు భయపడుతూ చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం పార్టీని అధినాయకుని విమర్శించడం మానుకుంటే వారి మనుగడ కూడా ప్రశ్నార్థకం కాకుండా ఉంటుంది లేకపోతే భవిష్యత్తులో కూడా గత ఎన్నికల్లో ఏదైతే ఫలితాలు వచ్చాయో మళ్లీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికొస్తే అవే ఫలితాలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు కెసిఆర్ తన తన కుటుంబ రాజకీయాలను సరిదిద్దుకోలేక చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సాగర్ నీటి జలాల పైన గతంలో జగన్మోహన్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి లకు చెంచాగిరి చేసిన మాట వాస్తవం కాదా కృష్ణా జిల్లాలో గోదావరి జిల్లాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల ఆర్థిక వెనుకబాటు తనానికి కారణం కేసీఆర్ ఈరోజు తెలంగాణలో 10 సంవత్సరాల పరిపాలించిన తర్వాత కూడా సెంటిమెంట్ ని రెచ్చగొడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం శాసనసభ్యుడుగా కూడా కెసిఆర్ పనికిరాడు నిజంగా ప్రజల పట్ల మమకారం ఉంటే ఈరోజు జగదీశ్ రెడ్డి కేసీఆర్ లు రాజీనామా చేసి మళ్లీ ప్రజల్లోకి వెళ్ళవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం ఆయన వెంట తెలంగాణ తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### క్రీడలు స్నేహాభావాన్ని పెంపోందిస్తాయి- మేకల శ్రీనివాసులు

### నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



ఊర్కొండ,ఫిబ్రవరి 22 విద్యార్థులు ఆటలో రాణిం చాలని నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు అన్నారు.క్రీడలు స్నేహాభావాన్ని పెంపొం దిస్తాయని తెలిపారు.వికారాబాద్ లో జరుగుతున్న సబ్ జూనియర్ కబడి ఛాంపియన్షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా బాలికల జట్టు క్వార్టర్ ఫైనల్ చేరుకుందని తెలియజేశారు.ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన మేకల శ్రీనివాసులు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



పెద్దపల్లి మండలం పెద్దబొంకురు గ్రామంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వలన మరో నిండు పసిబిడ్డ తల్లి కలవెన సౌమ్య గారు మరణించడం చాలా బాధాకరమైన విషయం.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష గారు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లం భూమేష్ , తెలంగాణ జాగృతి నాయకుడు మనోజ్,గజ్జెల అఖిల్,ఒడ్డి నరేష్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువత మేలుకోవాలి

### - వాకింగ్ రన్నింగ్ కు మెడిటేషన్ యోగాకు దగ్గరవ్వాలి
### - మత్తుకు దూరంగా ఉండాలి
### - రాజకీయాలలో రాణించాలి- సేవ చేస్తూ జీవించాలి



జూలూరుపాడు,ఫిబ్రవరి 22 ):ఎమ్మార్పీఎస్ జూలూరుపాడు మండల అధ్య క్షులు దిబ్బెందుల సాయికు మార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న యువత మత్తుకు బానిస కాకుండా సమాజ సేవ చేస్తూ ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రతి సమస్యకు పరిష్కార మార్గంగా అడుగులు వేస్తూ మండల పరిధిలో ఉన్న ప్రజలను మంచి మార్గంలో అడుగులు వేపిస్తూ ఉండాలని ఆయన అన్నారు మండలంలో ఎక్కడ చూసినా కొంత యువత మత్తుకు బానిసై ఎప్పుడు మత్తులోన ఊగితేలుతో ఉంది అలాంటి వారిని చూసి కొందరు ప్రజలు అసహ్యించుకుంటున్నారు అదే కాకుండా కొంత యువత మెరుగ్గానే ఉన్నారు అలాంటి యువత మత్తు మార్గంలో పడకుండా నిత్యం మెడిటేషన్ యోగాలు వాకింగ్లో రన్నింగ్ లు చేస్తూ మండల పరిధిలో ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అధికారులు ఆ సమస్యను పరిష్కరించేదాకా తిరిగి సమస్య పరిష్కారం వరకు కృషి చేసి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ యువత రంగంలో ఎదుగుతూ రాజకీయంలో కూడా అడుగులు పెట్టి యువత అంటే ఏమిటో ప్రజలకు సమాజానికి తెలిసేటట్లుగా చూపెట్టాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు....

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



ఎస్ఎల్బీసీ టన్నెల్, స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవర కొండ వైపు వెళ్లే టన్నెల్ 14కిలోమీటర్ ఇన్లెట్ వద్ద (దోమలపెంట దగ్గర)సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల జరిగిన ప్రమా దంపై బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవం కొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..... గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు...

## డ్రగ్స్ మత్తు పానీయాలపై ఉక్కుపాదం మోపుదాం.యువత విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్ల పట్ల దూరంగా ఉండాలి

### యువత విద్యార్థులకు ఇబ్రహీంపట్నం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు



ఇబ్రహీంపట్నం. ఫిబ్రవరి 22: అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని బ్రిలి యంట్ ఇంజనీ రింగ్ కళాశాలలో శనివారం ఉదయం నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేంక ప్రతిజ్ఞ కార్యక్ర మంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. డ్రగ్స్ మత్తు పానీయాల వాడకంపై కఠిన మైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ కి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదన్నారు. డ్రగ్స్ గ్రామాల్లోకి పాకిందని పెద్దలు ప్రోత్సహించారని గుర్తు చేశారు.గ్రామాల్లో యువత విద్యార్థులు ఇలాంటి మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యర్థులు తదితరులు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ నియోజకవర్గంలో పోస్టల్ కార్డుల ఉద్యమం

### నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు పోస్టల్ కార్డు రాసి ప్రియాంక గాంధీ కి పోస్ట్ ద్వార పంపించారు.



సంగారెడ్డి జిల్లా 22ఫిబ్రవరి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు రవాణా సౌకర్యం కొరకు ప్రతి ఒక్కరికి ఎలక్ట్రికల్ స్కూటీని పంపిణీ చేస్తామని కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ చెప్పి మమ్మల్ని మోసం చేశారని నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు పోస్టల్ కార్డు రాసి ప్రియాంక గాంధీ గారికి పోస్ట్ ద్వార పంపించారు.ఈ కార్యక్రమంలో గౌరవ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి కూతురి %ు=ాం% స్టేట్ జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ రెడ్డి వారితోపాటు మాజీ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్, నాయకులు ప్రశాంత్ సాగర్, చంద్రశేఖర్ రెడ్డి, చింటూ నరేష్, ప్రమోద్ గౌడ్, భూమేష్, గౌరీ ప్రసాద్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# విద్య దార్శనికుడు మౌలానా ఆజాద్

### - ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి
### -దేశ మొదటి విద్యా శాఖ మంత్రి ఆజాద్
### -స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్
### -విద్యా మార్పులకు ఆద్యుడు అబ్దుల్ కలాం ఆజాద్- రాజారాంప్రకాష్
### -మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్

వనపర్తి,ఫిబ్రవరి 22 వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యా దార్శనికుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67 వర్ధంతిని మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజా రాంప్రకాష్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఖిలాఫత్ ఉద్యమ నాయకుడు,సహాయ నిరాకరణోద్యమం,ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న పోరాట యోధుడు భారతదేశం మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా దార్శనికుడు అన్నారు.దేశ స్వాతంత్రం కోసం జైలుకెళ్లిన నాయకుడు మహాత్మాగాంధీ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో కలిసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని నిమ్నకులాల హక్కులకోసం రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో మౌలానా అబుల్ కలాంఆజాద్ పాల్గొన్నాడు .

భారతదేశం మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన జ్ఞాన మనిషి, ఆయన బహుభాషా కోవిదుడు భారత ప్లాటో మౌలానా,ఇతని జయంతిని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటారు మరియు జాతీయ ముస్లిం దినోత్సవంగా జరుపుకుంటారు అని అన్నారు భారత ప్రభుత్వం అతనికి భారతరత్న బిరుదుతో ఘనంగా సత్కరించింది.దేశ ప్రజలందరూ విద్యావంతులైన అప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని కొనియాడిన జ్ఞాననేత్రం ఆజాద్ భారతీయ విద్య వికాసాన్ని స్వల్ప కాలంలో పురోగమనం వైపు నడిపించిన విద్యామంత్రి ఆయన. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ సెకండరీ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్, రీసెర్చ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ బ్యూరో, భారతీయ సాంస్కృతిక సంబంధాల మండల వంటి అనేక విద్యా సంస్థను ప్రారంభించారు.హిందీని జాతీయ భాషగా ప్రకటించడానికి ఏకాభిప్రాయం తీసుకు వచ్చారు.వ్యాయామ



విద్యను క్షేత్రస్థాయి జ్ఞానం కోసం విజ్ఞాన విహార యాత్రలు ప్రత్యేక పాఠశాలను సామాజిక సేవా దృక్పథంతో విద్యా సంస్థను ప్రారంభించిన విద్యా విప్లవం.ఆయన మానసిక శారీరక దివ్యాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలను ఇంకా అనేక సామాజిక సేవా దృక్పథంతో విద్యా సంస్థలను స్థాపించిన దిశాలి అతడు కాబట్టి అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడురాజారాంప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరి రాజాచారికవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మజిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడుగంధం నాగరాజు

రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య

తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గాయకుడు బాలేమీయవిశ్రాంత ఉపాధ్యాయులు భద్రసేనయ్య

పాలిటెక్నిక్ విశ్రాంత ఉపాధ్యాయులు భగవంతు రెడ్డి

ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు గోనూరు వెంకటస్వామి

విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది ముున్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకు

అండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని

సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్ళెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై

# గ్రామాల్లో కోతుల బెడద..నగరాల్లో కుక్కల బాధ

### పిల్లలు,మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి- చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

హైదరాబాద్,ఫిబ్రవరి22 గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల మడావిడిలో ఇప్పుడు చాలామండి కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నేళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్నిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కులు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్ధులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుద్ధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టేరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.

# మారని ఎయిర్ ఇండియా తీరు

### విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా
### కేంద్రమంత్రి చౌహాన్ అసహనం







న్యూఢిల్లీ,ఫిబ్రవరి22 ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అద్వానంగా ఉంటుందని ఊహిం చలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణి కులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్యం÷–ర వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు. సుమారు 69 ఏళ్ల తర్వాత 2022లో ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అధికారికంగా అప్పగించింది.

# కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

### 60కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి





లక్నో,ఫిబ్రవరి22ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించు కునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడిం చారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమే ళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నా నాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.


ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుం డడంతో భక్తులు భారీగా తరలివ స్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.




# అదానీ సంపదలో రూ.లక్ష కోట్లు ఫట్

**ఈ ఏడాదిలో అత్యధికంగా నష్టపోయిన బిలియనీర్లలో మస్క్ తర్వాత అదానీయే..**

**రూ.3 లక్షల కోట్లు తగ్గిన మస్క్ నెట్‌వర్త్**





న్యూఢిల్లీ: భారత్‌లో రెండో అతి పెద్ద ధనవంతుడైన గౌతమ్ అదానీ సంపదకు భారీగా గండి పడింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు అదానీ వ్యక్తిగత ఆస్తి 1,190 కోట్ల డాలర్ల (రూ.1.03 లక్ష ల కోట్లు) మేర తగ్గి 6,680 కోట్ల డాలర్లకు (రూ.5.81 లక్షల కోట్లు) పడిపోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలో అదానీ ప్రస్తుతం 23వ స్థానానికి జారుకున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ నుంచి సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాలు చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులకు 25 కోట్ల డాలర్ల (రూ.2,200 కోట్ల) లంచాలు ఇచ్చారనే ఆరోపణలపై గత ఏడాదిలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, సాగర్ అదానీ సహా 8 మంది వ్యక్తులపై అమెరికాలో కేసు నమోదైంది. దాంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ గడిచిన కొన్ని నెలల్లో భారీగా తగ్గుతూ వచ్చింది. తత్ఫలితంగా గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద కూడా క్షీణించింది. 2025లో అత్యధికంగా సంపద నష్టపోయిన ప్రపంచ బిలియనీర్లలో టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ తర్వాత స్థానం అదానీదే. ప్రపంచంలో నం.1 ధనవంతుడైన మస్క్ నెట్‌వర్త్ ఈ ఏడాదిలో 3,520 కోట్ల డాలర్ల (రూ.3.06 లక్షల కోట్లు) మేర తగ్గి 39,700 కోట్ల డాలర్లకు (రూ.34.54 లక్షల కోట్లు) పడిపోయింది. కాగా, భారత కుబేరుడు ముకేశ్ అంబానీ ఆస్తి కూడా కరిగిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 294 కోట్ల డాలర్ల (రూ.25,578 కోట్లు) మేర తగ్గి 8,770 కోట్ల డాలర్లకు (రూ.7.63 లక్షల కోట్లు) పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ రిచ్ లిస్ట్‌లో అంబానీ ప్రస్తుతం 17వ స్థానంలో ఉన్నారు.

# అలర్ట్.. ఆధార్‌లో మీ నంబర్, పేరు, అడ్రస్ ఎన్నిసార్లు మార్చుకోవచ్చో తెలుసా..




మీరు మీ ఆధార్ వివరాలను మార్పు చేసుకోవాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఆధార్ అప్‌డేట్ విషయంలో కొన్ని రూల్స్ పాటించాలి. లేదంటే మీ వివరాలు ఎప్పటికీ మారకుండా అలాగే ఉంటాయి. దీనికోసం ఏం చేయాలనే విషయాలను ఇక్కడ చూద్దాం. ప్రస్తుతం భారతీయులకు ఆధార్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా మారిపోయింది. అయితే దీనిని తీసుకుని పదేళ్లు దాటిన వారు సహా ఆధార్‌లో తప్పులు ఉన్న వారు కూడా సరిదిద్దుకోవాలని ఫ్రీ ఛాన్స్ ఇచ్చారు. గతంలో దీని గడువు డిసెంబర్ 14, 2024 వరకు ఉండగా, ఇటీవల జూన్ 14, 2025 వరకు పొడిగించారు. దీంతో మీ ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు జూన్ వరకు సమయం ఉంది. కానీ అప్‌డేట్ చేసుకునే విషయంలో మాత్రం కొన్ని తప్పులు చేయొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఆధార్ అడ్రస్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలను మార్పు చేసుకునే విషయంలో పరిమితి ఉందని చెబుతున్నారు. ఈ పరిమితి దాటితే మార్పు చేసుకునేందుకు మళ్లీ ఛాన్స్ ఉండదని అంటున్నారు.

# మార్చి 2025లో బ్యాంకు సెలవులు.. ఈసారి ఎన్ని రోజులంటే..




మరికొన్ని రోజుల్లో ఫిబ్రవరి నెల పూర్తి కాబోతుంది. ఈ క్రమంలో వచ్చే మార్చిలో ఎన్ని రోజులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఎన్ని రోజులు పనిచేయనున్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ సెలవుల్లో రెండో, నాల్గో శనివారాలతోపాటు ఆదివారం, ఇతర పండుగలు కూడా ఉన్నాయి. అయితే ఈసారి మార్చి 2025లో 13 రోజులు సెలవులు వచ్చాయి. మిగతా రోజుల్లో బ్యాంకులు పనిచేయనున్నాయి. కానీ ఈ సెలవులు ఆయా రాష్ట్రాలను బట్టి మారుతుంటాయి.

# సోఫీ ఖాన్ తో ధావన్ చెట్టా పట్టాల్




భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ తాజాగా మిస్టరీ విమెన్ తో తారాస పడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ధావన్.. తాజాగా భారత్, బంగ్లాదేశ్ తో మ్యాచ్ కు హాజరయ్యాడు. భారత ప్లేయర్లను కలిసి, పేరుపేరునా పలకరించి ఉత్సాహంగా గడిపాడు. అనంతరం వీఐపీ బాక్స్ నుంచి మ్యాచ్ ను వీక్షించాడు. అయితే అతనితోపాటు విదేశీ యువతి ఉండటంపై చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలోనే ఆమెతో కలిసి చాలాసార్లు ధావన్ కనిపించాడని తెలుస్తోంది. ఐర్లాండ్ కు చెందిన సోఫీ ఖాన్ ఆమె పేరని తెలుస్తోంది. అయితే వీరిద్దరి రిలేషన్ పై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు. 39 ఏళ్ల ధావన్ కు ఇప్పటికే పెళ్లై, విడాకులయ్యాయి. ఆస్ట్రేలియాకు చెందిన ఆయేషా ముఖర్జీని పెళ్లాడగా, ఈ జంటకు జోరావర్ అనే బాలుడున్నాడు. అయితే ధావన్ కంటే పదేళ్లు పెద్దదైన ఆయేషాకిది రెండో వివాహం కావడం విశేషం. మొదటి భర్తతో ఆమెకు ఇద్దరు కూతుర్లున్నారు. విడాకుల అనంతరం తన కొడుకుని కలవలేకపోతున్నట్లు సోషల్ మీడియాలో చాలాసార్లు ధావన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాజాగా సోఫీతో బహిరంగంగా చెట్టాపట్టాలు వేసుకోవడంపై సోషల్ మీడియాలో అభిమానులు నానా రకాలుగా పోస్టులు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి సాధించాలని భావించిన భారత్ కు ఆదిలోనే ఎదురుదెబ్బ తాకింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అతడు లేని లోటు పూరించలేనదని, ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని ధావన్ కొనియాడాడు. అతను దూరం కావడంతో భారత విజయవకాశాలపై గండి పడినట్లు వ్యాఖ్యానించాడు. అయితే బుమ్రా దూరమైన వేళ, యువ పేసర్లు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి తోడుగా హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ లను టీమిండియా కోసం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో తొలి వారంలో జరిగిన వన్డే సిరీస్ లో అరంగేట్రం చేసిన హర్షిత్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ఏకంగా అతడిని మెగాటోర్నీకి ఎంపిక చేశారు. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ ద్వారా తొలి ఐసీసీ టోర్నీ ఆడిన హర్షిత్ .. మూడు వికెట్లతో సత్తా చాటాడు. హర్షితో లోని అగ్రెసివ్ నెస్ తనకు బాగా నచ్చిందని, తనో వికెట్ టేకింగ్ బౌలరని కొనియాడాడు. ఇంగ్లాండ్ సిరీస్ లో నిరూపించుకుని జట్టులోకి వచ్చిన అతడు, అదరగొడుతున్నాడని వ్యాఖ్యానించాడు. ఈ టోర్నీలో తను సత్తా చాటిన భారత్ కు ఒక ఎక్స్ ఫ్యాక్టర్ రూపంలో తను ఉపయోగపడగలడని వ్యాఖ్యానించాడు. ఇక మెగా టోర్నీలో బంగ్లాదేశ్ తో తొలి మ్యాచ్ ఆడిన ఇండియా.. ఆరు వికెట్లతో ఘన విజయం సాధించింది. రెండో మ్యాచ్ లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆదివారం దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఇక తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్.. ఒత్తిడిలో ఉంది. భారత్ చేతిలోనూ ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

## ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం



## ఆర్సీబీ వరుస విజయాలకు చెక్

బ్ల్యూపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుస విజయాలకు బ్రేక్ పడింది. ఒక్కరోజు విరామం తర్వాత శుక్రవారం ప్రారంభమైన లీగ్ మ్యాచ్ లో ఆర్సీబీపై 4 వికెట్లతో ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం సాధించింది. బెంగళూరులో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 167 పరుగులు చేసింది. ఎలీసా పెర్రీ విధ్వంసకర ఫిఫ్టీ (43 బంతుల్లో 81, 11 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. అమన్ జ్యోత్ కౌర్ ఆల్ రౌండ్ షో (34 నాటౌట్, 3-22)తో సత్తా చాటడంతో టార్గెట్ ను 19.5 ఓవర్లలో ఆరు వికెట్లకు 170 పరుగులు చేసి పూర్తి చేసింది. బౌలర్లలో జార్జియా వారెహమ్ మూడు వికెట్లతో సత్తా చాటింది. ఆల్ రౌండర్ గా రెండు విభాగాల్లో రాణించిన అమన్ జ్యోత్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. శనివారం మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో యూపీ వారియర్జ్ తలపడతారు. బ్యాటింగ్ ఫస్ట్ చేసిన ఆర్సీబీకి మంచి ఆరంభం దక్కలేదు. 48 పరుగులకే ఓపెనర్లు స్మృతి మంధాన , డాని వ్యాట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో పించ్ హిట్టర్ గా బరిలోకి దిగిన పెర్రీ.. ఆద్యంతం బౌండరీలతో ఆకట్టుకుంది.

11 ఫోర్లు, 2 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆటాడుకుంది. దీంతో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. పెర్రీతో పాటు రిచా ఘోష్ (28) ఫర్వాలేదనిపించగా, మిగతా బ్యాటర్లు అంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. తాను ఉన్నంత వరకు స్కోరు బోర్డును పరుగులెత్తించిన పెర్రీ.. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ ఐదో బంతికి ఔటయ్యింది. బౌలర్లలో షబ్నిం ఇస్మయిల్, నాట్ స్కివర్ బ్రంట్, హీలీ మాథ్యూస్, సంస్కృతి గుప్తా తలో వికెట్ సాధించారు.

# కెప్టెన్? రోహిత్ శర్మపై భారీ అంచనాలు

**- క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ**

**-రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? కామెంట్స్**




2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్?కు దుబాయ్ వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్? నేపథ్యంలో కెప్టెన్? రోహిత్ శర్మపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల ఇంగ్లాండ్?తో సిరీస్?లో ఫామ్?లోకి వచ్చిన హిట్?మ్యాన్ బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో దూకుడుగా ఆడి ఆకట్టుకున్నాడు. దీంతో రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? ఇంట్రెస్టింగ్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. రోహిత్ తన ఫామ్?ను కొనసాగించాలని, అతడు క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ బాదేయగలడని అన్నాడు. 'రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తే కేవలం 60 బంతుల్లోనే సెంచరీ బాదేస్తాడు. అతడి ఆటతీరు అలా ఉంటుంది. ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాడంటే అంతే ఇక. కేవలం ఫోర్లు, సిక్సలతోనే పరుగుల వరద పారిస్తాడు. షార్ట్ పిచ్ బంతులను ఆడటంలో అతడు అత్యుత్తమం. అలాగే 145-150 కి.మీ. వేగంతో వచ్చే బంతిని కూడా ఈజీగా ఆడేస్తాడు. చాలా తేలికగా హుక్ చేసి బౌండరీగా మారుస్తాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించే ప్లేయర్. రోహిత్?తోపాటు విరాట్ కోహ్లీకి ఫామ్‌తో సంబంధమే లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మరీ ముఖ్యంగా వన్డేల్లో వారిద్దరూ మ్యాచ్ విన్నర్లు. రోహిత్ ఇబ్బంది పడుతూనే పరుగులు చేస్తున్నాడు. అదే కాస్త కుదురుకుంటే ప్రత్యర్థికి మరింత ప్రమాదమే' అని యువీ పేర్కొన్నాడు. 'ప్రస్తుత టీమ్‌ఇండియాలో ప్రతి ఆటగాడు అద్భుతమైన ప్లేయర్ అని అనడంలో అనుమానమే లేదు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జట్టు విజయాల్లో గత రెండు దశాబ్దాలుగా ప్రభావం చూపిస్తున్నారు. ఒకవేళ వాళ్లిద్దరు త్వరగా ఔటయ్యారంటే టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన పరిస్థితి ఉంటుంది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 ఫిబ్రవరి 2025




# చిరంజీవి హీరోగా నాని చిత్ర నిర్మాణం



కోర్ట్ సినిమా అద్భుతంగా ఉంటుందని వెల్లడి

చిరంజీవి కథానాయకుడిగా నాని ఓ సినిమా నిర్మించనున్నారు. 'దసరా' ఫేం శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన నానితో 'ప్యారడైజ్'సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక చిరంజీవి సినిమా మొదలుపెట్టే అవకాశం ఉందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాతగా నాని ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించుకోనుందని నాని స్వయంగా వెల్లడించారు. శుక్రవారం జరిగిన 'కోర్ట్' సినిమా కార్యక్రమంలో నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీశ్ దర్శకుడిగా నాని సమర్పణలో 'కోర్ట్' సినిమా తెరకెక్కింది. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా. ఈ నేపథ్యంలో నాని ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫస్ట్ హియరింగ్ విత్ మీడియా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి సినిమా విశేషాలు చెప్పుకొచ్చారు.'అందమైన ప్రేమకథ.. బలమైన డ్రామా.. గొప్ప సందేశం.. అన్నీ ఉన్న చిత్రం 'కోర్ట్: ది స్టేట్ వర్సెస్ నోబడీ'. దీని విషయంలో నేను అందరికీ ఓ మాట ఇస్తున్నా. సినిమా పూర్తయ్యే సరికి థియేటర్లలో ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా లేచి నిలబడి చప్పట్లు కొడతారని నమ్ముతున్నానని అన్నారు కథానాయకుడు నాని. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీశ్ తెరకెక్కించారు. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజీ, సాయికుమార్, హర్ష వర్ధన్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాలో స్పృశించిన అంశం చాలా సున్నితమైనది. ఇలాంటి కథలు చెప్పేటప్పుడు చిన్న ఒత్తు, పొల్లు కూడా పక్కకు పోకూడదు. అందుకే దర్శకుడు జగదీశ్ దీనికోసం చాలా రీసెర్చ్ చేశాడు. అలాగే హర్ష – శ్రీదేవి నటన.. వాళ్ల అందమైన ప్రేమకథ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా పూర్తయ్యే సరికి తప్పకుండా అందరికీ పోక్సో చట్టం గురించి ఓ అవగాహన వస్తుంది. ఇది తప్పకుండా పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని వాస్తవ సంఘటనల్ని.. దాని తాలూకా కేసుల్ని ఆధారం చేసుకుని ఫిక్షనల్‌గా ఈ చిత్ర కథను అల్లుకున్నాం. నాని నిర్మాణంలో చేయడం వల్ల ఇది మరింత ఎక్కువ మందికి చేరువ చేసే అవకాశం దొరికింది. పోక్సో చట్టానికి సంబంధించిన ఓ సున్నిత అంశాన్ని ఈ సినిమాలో చర్చించనున్నామని అన్నారు దర్శకుడు రామ్ జగదీశ్. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. నాకు కోర్టు రూం డ్రామా చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ కథ విన్నప్పుడు అందరికీ స్ఫూర్తినిచ్చే సినిమా అవుతుందనిపించింది.

# అంజనాదేవికి ఏమీ కాలేదు

## సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన





మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడించింది.

# ఛావాకు మోడీ ప్రశంసలు

## సంతోషాన్ని వెల్లడించిన నటుడు విక్కీ కౌశల్




విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు.



ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు.

# ఓదెల-2లో నాగసాధుగా తమన్నా




మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.

# ఈడీ తీరుపై మండిపడ్డ దర్శకుడు శంకరన్



ఆస్తుల అటాచ్‌మెంట్ అక్రమమని వెల్లడి

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎంథిరన్' సినిమాకు సంబంధించి నమోదైన కాపీరైట్ ఉల్లంఘన కేసులో శంకర్‌కు చెందిన దాదాపు రూ.10 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేయడంపై ఆయన మౌనం వీడారు. ఈడీ చర్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఈడీ ఇలాంటి చర్యలకు పాల్పడటం తనని ఎంతగానో బాధించిందని ఆయన పేర్కొన్నారు. చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీసుకున్న చర్యలను ఉద్దేశించి పలు విషయాలను ప్రేక్షకుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నా. 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించి నిరాధారమైన ఆరోపణలను ఆధారంగా చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ చర్య న్యాయపరమైన వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే కాకుండా చట్ట ప్రక్రియ దుర్వినియోగాన్ని సూచిస్తుంది. 'ఎంథిరన్' కాపీరైట్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాక్ష్యాధారాలు, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించిన అసలైన హక్కులు తనకే ఉన్నాయంటూ అరూర్ తమిళనాథన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని ఈవిధంగా ఈడీ నా ఆస్తులను అటాచ్ చేసింది. కాపీరైట్ ఉల్లంఘన అనేది జరగలేదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి ఇలా చర్యలు తీసుకోవడం నన్నెంతో బాధించింది' అని ఆయన పేర్కొన్నారు. తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి శంకర్ 'ఎంథిరన్' సినిమా తెరకెక్కించారంటూ అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) నివేదిక కూడా శంకర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. జిగుబా కథకు, రోబో సినిమాకు మధ్య చాలా పోలికలు ఉన్నాయని తెలిపింది. శంకర్ కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని ఉల్లంఘించినట్లు ఆ వివరాల ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com